# బ్రాహ్మణుడు - దొంగ - బ్రహ్మరాక్షసుడు





అనగనగా ఒకానొక అగ్రహారంలో ఒక బ్రాహ్మణుడు ఉండేవాడు. అతను తన రోజువారీ హోమములు మరియు ఇతర క్రియాకర్మల కోసం రెండు గోవులను కొని చక్కగా పోషిస్తూ ఉండేవాడు. ఈ బలిష్టమయిన , అందమయిన గోవులని చూసి ఒక దొంగ ఎలాగయినా ఈ గోవులని ఎత్తుకుపోవాలి అని సమయం కోసం వేచి చూస్తూ ఉన్నాడు.

అలా ఒక రోజు రాత్రి, కారు మబ్బులు కమ్మి సన్నగా చినుకులు పడుతూ ఉండగా మనుష్య సంచారం లేకుండా చూసి ఆ దొంగ , గోవులని దొంగిలించుకుని పోవటానికి ఇదే మంచి సమయం అనుకుని నెమ్మదిగా బ్రాహ్మణుడి ఇంటికి బయలుదేరాడు. అలా చీకటిలో కొంత దూరం పోయాక , ఎదురుగా వస్తున్న ఒక వ్యక్తి కనపడక అతన్ని ఢీకొని , ఒక్క క్షణం భయపడి తరువాత తమాయించుకుని "ఎవడ్రా నువ్వు ?" అని గట్టిగా అరిచాడు.

PDF created with pdfFactory trial version www.pdffactory.com

అప్పుడు ఆ వ్యక్తి "నేను బ్రహ్మ రాక్షసుడిని. నన్ను తాకగలిగిన ధైర్యం ఉన్న నువ్వు ఎవడివిరా ? " అని ప్రశ్నించాడు. అప్పుడు దొంగ " నన్ను దొంగ అంటారులే" అని సమాధానం చెప్పాడు.

"సరే నువ్వు ఎవడివి అయితే నాకెందుకులే కాని - ఇంత పొద్దు పోయి ఎక్కడికి పోతున్నావు" అని బ్రహ్మరాక్షసుడు , దొంగని అడిగాడు. ఇదిగో ఈ గ్రామంలో ఒక బ్రాహ్మణుడి ఇంటిలో రెండు మంచి గోవులు ఉన్నాయి. వాటిని ఎత్తుకుని పోవటానికి వెళ్తున్నాను అని దొంగ బదులు చెప్పాడు. అప్పుడు బ్రహ్మరాక్షసుడు "సరే నేను కూడా ఆ బ్రాహ్మణుడి ఇంటికే పోతున్నాను. ఏదన్నా తినటానికి దొరుకుతుందేమో అని. సరే ఇద్దరం అటే పోతున్నాము కనక కలిసే పోదాము" అని ఇద్దరూ కలిసి బయలుదేరారు.

సరే కొంచెంసేపు అయ్యాక బ్రాహ్మణుడి ఇల్లు వచ్చింది. అప్పుడు బ్రహ్మరాక్షసుడు దొంగతో " నేను ముందుగా పోయి ఆ బ్రాహ్మణుని లేపుతాను. అతను నాకు తినటానికి ఏదన్నా పెడతాడు, తర్వాత నువ్వు ఆ గోవులని తోలుకుని పో " అని అనగానే మన దొంగ వాడు దానికి అంగీకరించక " నువ్వు ముందుగా ఆ బ్రాహ్మణుడిని లేపితే నేను ఆవులని ఎలా తోలుకుని పోతాను ? నీ పిలుపులకి అందరు లేవగానే నేను పలాయానం చిత్తగించవలసి వస్తుంది. కాబట్టి నేను ముందుగా ఆవులని తీసుకుని పోతాను. తర్వాత నువ్వు ఆ బ్రాహ్మణుడిని పిలుచుకో, ఏమన్నా చేసుకో " అన్నాడు.

ఆ మాటలకి బ్రహ్మరాక్షసుడికి తిక్క రేగి ఇద్దరూ కొట్టుకోవటం మొదలు పెట్టారు. వీళ్ళ గొడవకి , చేసే రొద కి బ్రాహ్మణుడికి మెళకువ వచ్చింది. అతను తలుపు దగ్గరికి వచ్చి " ఎవరు మీరు, అర్ధరాత్రి పూట మా వాకిట్లోకి వచ్చి కొట్టుకుంటున్నారు , ఎందుకు ? అసలు మీరు ఎవరు ? " అని ప్రశ్నించాడు.

PDF created with pdfFactory trial version www.pdffactory.com

అప్పుడు దొంగ " వీడొక బ్రహ్మరాక్షసుడు. నిన్ను పట్టుకుని బాధించటానికి వచ్చాడు" అని సమాధానం చెప్పాడు. బ్రహ్మరాక్షసుడు " వీడొక దొంగ , నీ ఆవులని దొంగిలించి తోలుకుని పోవటానికి వచ్చాడు" అని బదులు చెప్పాడు. ఇక పరిస్థితి అర్థం అయ్యిన బ్రాహ్మణుడు ఉపాయంగా పెద్ద కంఠంతో పిశాచాలు పారిపోయే మంత్రాలు చదవగానే , అక్కడ నిలవలేక బ్రహ్మరాక్షసుడు పారిపోయాడు. అలా పెద్ద కంఠంతో మంత్రాలు చదువుతుంటే అవి విని ఇతరులు ఎక్కడ నిద్ర లేస్తారో , ఎక్కడ తనని చూసి పట్టుకు దేహశుద్ధి చేస్తారో అని దొంగ కూడా చల్లగా జారుకున్నాడు...

చూసారా మరి పిల్లలూ , ఈ కథ లోని నీతి ఏమిటి ?
అహితులు తమలో తాము విరోధించుకోవటం వలన అసలు వారికి మేలు కలుగును.
అందుకని శత్రువులలో భేదము పుట్టించటానికి జ్ఞాతిని మించిన ఉపాయము లేదు అన్న మాట.
ఎప్పుడు శత్రువుకి దాయాదిని ఒకడిని లేవదీయాలి అన్న మాట.

Keywords: Telugu Chinna Pillala Kathalu, Pillala Neeti Kadhalu, Telugu lo chinna pillala kosam neeti kathalu, telugu short stories, kids stories Brahmin, brahmanudu , donga, brahma rakshasa, brahma rakashasudu katha, satruvu nIti kathalu

www.maganti.org
Vamsi M Maganti
contact@maganti.org

PDF created with pdfFactory trial version www.pdffactory.com